క్లుప్తంగా

నేటి నుంచి స్టాప్ డయేరియా కార్యక్రమం

దాచేపల్లి : ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఇమ్మడిశెట్టి అమూల్య ఆదివారం తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఓఆర్ఎస్, జింక్ మాత్రల వల్ల డయేరియా బారి నుంచి బయటపడవచ్చునని చెప్పారు. వాంతులు, విరేచనాలతో బాధపడే వారు తక్షణమే వైద్యసేవలు పొందాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

నేడు చౌడేశ్వరి ఆలయ వార్షికోత్సవం



రెంటచింతల: స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో వేంచేసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం 16వ వార్షికోత్సవాలు సోమవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ప్రధాన అర్చకులు ఓరుగంటి మారుతీశర్మ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం, 9కి హోమం, 10 గంటలకు బోనాల సమర్పణ ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు మహాన్నదానం చేస్తారని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

స్వస్థలానికి సాయిరామ్ మృతదేహం



అచ్చంపేట : మండలంలోని కోనూరు గ్రామానికి చెందిన గుంటుపల్లి సాయిరామ్(25) ఉన్నత చదువుల నిమిత్తం మూడు సంవత్సరాల క్రితం లండన్ వెళ్లారు. ఈ నెల 2వ తేదీన అక్కడ బీచ్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహాన్ని స్వగ్రామమైన కోనూరుకు స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ నాయకులు కంచేటి సాయిబాబు సహకారం, స్నేహహస్తాలు ఫౌండేషన్ కృషితో ప్రత్యేక విమానంలో శనివారం తీసుకొచ్చారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో మృతదేహం తరలించారు. అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వ అంబులెన్స్‌లో శనివారం రాత్రి స్వగ్రామమైన అచ్చంపేటకు తీసుకొచ్చారు. ఉన్నత చదువులు చదువుకుంటూ ఉద్యోగం చేసేందుకు లండన్ వెళ్లిన కుమారుడు విగతజీవిగా రావడంతో తల్లి అన్నపూర్ణమ్మ, కుటుంబసభ్యులు, బంధువులు తల్లడిల్లిపోయారు. కన్నీరుమున్నీరుగా ఆదివారం ఉదయం సాయిరాం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు కూడా సాయిరామ్‌కు నివాళులర్పించారు.

భూసార పరీక్ష.. రైతుకు రక్ష!

- నేల స్వభావం ఆధారంగా పంట
- పోషకాలతో అధిక దిగుబడులు
- పెట్టుబడి కూడా తగ్గుముఖం
- ఆచరణలో పెడితే సత్ఫలితాలు



పంట వేసేందుకు సిద్ధంగా ఉన్న పొలం

దాచేపల్లి: భూసార పరీక్షలు రైతులకు మేలు చేస్తాయి. అనవసరంగా పంటల సాగు కోసం ఎక్కువ పెట్టుబడి పెట్టే కంటే భూసార పరీక్షలు చేయించుకోవటం ద్వారా భూమి స్థితిగతులు తెలుసుకోవచ్చు. దానికి అనుగుణంగా సాగు చేయటం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పంటల సాగులో విత్తనం నాటిన నాటి నుంచి దిగుబడి వచ్చే వరకు పంటకు కావాల్సిన పోషకాలు అందిస్తే దిగుబడులు సాధించవచ్చు. అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులను విచ్చలవిడిగా వినియోగిస్తుంటారు. దీని వల్ల భూసారం బాగా తగ్గిపోయి దిగుబడులు కూడా గణనీయంగా తగ్గుతాయి. రైతులు నష్టాలబారిన పడతారు. దాచేపల్లి మండల వ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారుగా 32 వేల ఎకరాల్లో వివిధ పంటలు రైతులు సాగు చేస్తున్నారు. సాగుకు ముందు ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించటం ఉత్తమం. నేల స్వభావం, ఇతర పరిస్థితులు తెలుసుకునేందుకు వ్యవసాయశాఖ అధికారులు మట్టి నమూనా సేకరించి, పరీక్ష చేస్తారు. పరీక్ష వల్ల పొలంలో ఏ పంట సాగు చేసుకోవాలనే విషయం తెలుసుకునే అవకాశం ఉంటుంది. పంటల సాగులో రసాయన, సేంద్రియ ఎరువులు, పురుగు మందులు ఎంతమేరకు వాడాలో తెలుస్తుంది. భూసార పరీక్ష భూమికి రక్షణగా ఉంటుంది. రైతు సాగు చేసే పంటలకు క్రిమిసంహారకాలు వాడకం వల్ల భూసారం ఒకేరకంగా ఉండదు. భూసారంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుని వ్యవసాయం చేస్తే రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అనుకూలమైన సమయంలో భూసార పరీక్షలు చేయించటం ఉత్తమం. వాస్తవానికి 85 శాతం మంది రైతులు భూమిలో పోషకాలు తెలుసుకోకుండానే సాగు చేస్తుంటారు. రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల రైతుకు అదనపు భారం తప్ప దిగుబడులు రావటం లేదు. మోతాదు కంటే ఎక్కువగా ఎరువుల వాడకం వల్ల భూమిలో సహజసిద్ధంగా ఉండే పోషకాలు అంతరించిపోతాయి. శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడానికి భూసార పరీక్షలు చాలా అవసరం. విత్తనానికి ముందు మట్టి పరీక్షలు చేయించుకుని ఫలితాలను బట్టి నేలకు పోషకాలు అందించేలా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మారిన వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా జీపీఎస్ విధానం ద్వారా మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేపడుతున్నారు.



పొలంలో మట్టి పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ఏఓ డి. పాపకుమారి

సూక్ష్మపోషకాలే ఆధారం

అన్నదాతలు పంటలో అధిక దిగుబడులు సాధించటం కోసం మోతాదుకి మించి రసాయనిక ఎరువులు, పురుగు మందులను వినియోగిస్తున్నారు. పొటాష్‌ని ఎక్కువగా వాడటం వల్ల మెగ్నీషియం, జింక్, ఇనుము వంటి సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా పోతున్నాయి. జింక్ లోపం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోవటంతో పంట దిగుబడిపై ప్రభావం చూపిస్తుంది. సూక్ష్మ, స్థూల పోషకాలతో పాటు పీహెచ్ సేంద్రియ కర్బనాల స్థాయి కీలకం. సేంద్రియ కర్బనం లోపిస్తే భూమి తన సహజ స్వభావాన్ని కోల్పోతుంది.ఎక్కువ మోతాదులో ఎరువులు వేసినా భూమి గ్రహించకుండా నిస్సారం అవుతుంది. భూమిలో సేంద్రియ కర్బనం 0.5 నుంచి 0.76 శాతం వరకు ఉంటే సాధారణంగా పరిగణిస్తారు. ఎక్కువ చోట్ల భూమిలో ఇది 0.1 నుంచి 0.2 శాతం వరకు ఉన్నట్లుగా పరీక్షల నివేదికల ద్వారా అధికారులు గుర్తించారు. పొలంలో సేకరించిన మట్టిని ప్రయోగశాలలో భౌతిక, రసాయనిక పద్ధతుల్లో విశ్లేషించి నేల స్వభావం, లక్షణాలు, పోషక విలువల స్థాయిని గుర్తిస్తారు. దీని ద్వారా భూమిలో లోపించిన లవణాలను గుర్తించి, దానికి అనుగుణంగా ఎరువులను వేసుకోవటం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. మూడేళ్లకు ఒకసారి భూసార పరీక్షలు చేయించటం మంచిదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. మట్టి నమూనాల సేకరణలో వ్యవసాయ శాఖలోని ఏఓ, వీఏఏలకు తగిన శిక్షణ ఇచ్చారు. మట్టి నమూనాలను సేకరించే పరీక్షలకు తరలించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై కూడా వారికి అవగాహన కల్పించారు.

ఆర్బీకేల్లో భూసార పరీక్షలు

భూసార పరీక్షలను రైతుభరోసా కేంద్రాల్లో వ్యవసాయశాఖ సిబ్బంది చేపడుతున్నారు. కోరిన రైతుల పొలాలకు సిబ్బంది వెళ్లి మట్టి నమూనాలు సేకరిస్తారు. భూమిలో ఉన్న పోషక పదార్థాలే కాకుండా చౌడు గుణాలు, సున్నపు శాతం నేల కాలుష్యాన్ని గుర్తించేందుకు పరీక్షలు ఉపయోగపడతాయి.

సాగులో ఈ పరీక్ష కీలకం



పంటల సాగులో భూసార పరీక్షలు ఎంతో కీలకంగా ఉంటాయి. మట్టి పరీక్షలు లేకుండా పంటలు సాగు చేయటం వల్ల దిగుబడులు తగ్గి రైతులు నష్టపోతారు. నేలలో ఆరోగ్యం ఉంటేనే మనిషి ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుంది. భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయ యజమాన్య పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే దిగుబడులు సాధించవచ్చు. భూసార ప్రయోగ కేంద్రంలో మట్టికి సంబంధించి నత్రజని సూచిక, నేలస్వభావం, లవణ సాంద్రత, సేంద్రియ కర్బనం స్థాయి లెక్కిస్తారు. భూసార పరీక్షలు చేసిన తరువాతనే పంటలు సాగు చేస్తే ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయి.

– దొండేటి పాపకుమారి, ఏఓ, దాచేపల్లి

చిరస్మరణీయుడు వెలుగూరి



వెలుగూరి విగ్రహం వద్ద వెట్‌గ్రైండర్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

సత్తెనపల్లి: ఆర్యవైశ్య నాయకుడు వెలుగూరి వెంకటేశ్వర్లు చిరస్మరణీయులని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని జర్నలిస్టుల కాంప్లెక్స్‌కు వెళ్లే దారిలో వెలుగూరి వెంకటేశ్వర్లు విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని ఆర్యవైశ్య నాయకుడు జమిలి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆర్య వైశ్య ప్రముఖులు, వెలుగూరి అభిమానుల సమక్షంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముగ్గురు నిరుపేదలకు వెట్ గ్రైండర్‌లను పంపిణీ చేశారు. 50 మందికి భోజన ప్యాకెట్లను అందించారు. ఆర్యవైశ్య నాయకులు సింగరి మధుసూదనరావు, మద్ది వెంకటేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, కొత్త రామ కృష్ణ, మాడ నాగరమేష్, కొత్తూరి విశ్వేశ్వరరావు, భవిరిశెట్టి సుబ్రమణ్యం, అచ్యుత శివ ప్రసాద్, కొత్త లక్ష్మయ్య, దేవరశెట్టి రవికుమార్, వేమా ప్రసాద్, కాకరపర్తి సుబ్రమణ్యం, దేవతి శివ ప్రసాద్, చిలకల శ్రీనివాసరావు, ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య, దివ్వెల శ్రీనివాసరావు, వనమా శివనాగేశ్వరరావు, కుంచనపల్లి శ్రీనివాసరావు, జింకా లోకేశ్వరరావు, జూపల్లి పోల్, దావులూరి కోటేశ్వరరావు, సహారా మౌలాలి, పెద్దింటి నాగేశ్వరరావు, కాటుమాల డేవిడ్, కోడిరెక్క దాస్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహాన్ని దహనం చేయడం దారుణం

రెంటచింతల: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం అద్దెపల్లి దళితవాడలో పెట్రోలు పోసి దహనం చేయడం నీచ రాజకీయాలకు పరాకాష్ట అని మాచర్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె. శ్రీనునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరికైనా రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలన్నారు. జగన్ తన ప్రభుత్వ హయాంలో కృష్ణా జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరు పెట్టి తన పెద్ద మనస్సును చాటుకున్న విషయాన్ని గుర్తు చేశారు. పేద ప్రజలకోసం అనేక పథకాలు అమలు చేసి వారి హృదయాలలో ఇప్పటికీ కొలువై ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని తగలపెట్టడం దుర్మార్గం, దారుణమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం సుపరిపాలన అందించి ప్రజల మన్ననలను పొందిన ప్రజా నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయడమంటే రానున్న తరాన్ని మనం ఎటు తీసుకుపోతున్నామో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి చెప్పి రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విగ్రహాలను ధ్వంసం చేసి హింసా రాజకీయాలను ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. తగలపెట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పేర్కొన్నారు.

క్రోసూరులో ఆగని వాన

క్రోసూరు: మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఓ మోస్తరుగా ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. పంట పొలాల్లో నీళ్లు పారాయి. రోడ్లపై నీళ్లు నిలిచిపోయాయి. రైతన్నలు వర్షాలతో ఆనందాలు వ్యక్తపరుస్తున్నారు. వర్షాల కారణంగా క్రోసూరు – అమరావతి డబుల్‌రోడ్డు పనుల కారణంగా గుంటూరు – అమరావతి మీదుగా క్రోసూరుకు నడిచే బస్సులు అమరావతి మండలంలోని జిడుగు వరకు మాత్రమే నడిచాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Join B.Sc Com Sci Learn Python, Join B.Sc Electronics Learn Basics of Cmosvlsi in First 2 Sems Free. Limited Seats. PLNM College.opp:ANU✆ 9177408565

■ Join B.Com Comp App Learn Tally, B.A Economi CS or His Story or Special English Learn MS Office in First 2 Sems Free Limited Seats.PLNM College. ✆ 9177408565

REAL ESTATE

■ AP రాజధాని అమరావతి, హైకోర్టుకు 6కి.మీ వద్ద గ॥8000/-, నిడమర్రు, భాజా వద్ద గ॥ 12వేలు మంగళగిరి కమర్షియల్ ITమాల్500 Sft, 30లు,15వేలురెంట్, లోసుకలదు. 9603530555

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED

■ Wanted Data Entry Operator, ASC Manager and Accountant for Pharmacy and Tally work. MNC Company. Guntur. Contact No: 9154261021

■ ప్రభావతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9849230580 అడ్రస్: 1/4, రామన్నపేట, కొరిటిపాడు, గుంటూరు

■ 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్ Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. 99632 55441

■ Wanted Teachers for KG to 5th, P.E.T, incharges, classical & study hours teachers. Fluency in English is must. Montessori Schools GNT ✆ 6305028254

■ Wanted Degree/B.Ed Qualified 5th to 10th Social, Maths Subject Teachers. Salary is negotiable. Contact ✆7018708230

■ డీలర్ & డిస్ట్రిబ్యూటర్స్ గుంటూరులోని ప్రముఖ కంపెనీ కొరకు కావలెను. ఆసక్తి కలవారు పూర్తి వివరాలకు సంప్రదించండి. ఫోన్: 7032351666

■ Wanted Qualified Experienced Teachers Higher Classes 6th to 10th Maths, Hindi & Social New Kennedy High School, Mangalagiri.7993409110/9866685689

■ DTP / గ్రాఫిక్ డిజైనర్స్ హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో పనిచేయుటకు డిగ్రీ, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, తెలుగు యాపిల్ కీబోర్డ్‌పై అనుభవం ఉన్నవారు రెజ్యూమును hoavtjobs@gmail.com కు పంపగలరు.

■ కృష్ణహాలు బ్లాక్‌శరీస్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్ & హెల్పర్స్ స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం, ఇంట్రస్ట్ ఉన్నవారు మాత్రమే సంప్ర॥ నాయర్ హోటల్ సెంటర్, లక్ష్మీపురం. 9652181223

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ పని చేయుటకు మహిళలు కావలెను. జీతం॥ వీక్లీ పేమెంట్ కలదు. సంప్రదించగలరు. ఫోన్ : 9110568544

■ మా సంస్థ నందు పార్ట్‌టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి/యువకులు కావలెను. ఆకర్షణీయమైన సంపాదన. సంప్ర॥ 7032856389

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, స్త్రీ & పురుషులు కావలెను. ✆ 80085 45666, 9989535178.

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15–28 వేలు. కాల్/ వాట్సప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217

■ విజన్ ఆటోమోటివ్స్ అపె ఆటో షోరూము గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్ నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్-4, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-20, స్పేరు పార్ట్స్ మేనేజర్-2, సర్వీసు మేనేజర్స్-2, సర్వీసు సూపర్ వైజర్స్-4, మెకానిక్స్-6, రిసెప్షనిస్టు-4, అకౌంటెంట్-2, హెల్పర్స్-6, కంప్యూటర్ ఆపరేటర్స్-4, కావలెను. సంప్ర॥ ✆ 77999 10196, Whatsapp- 93982 01729, email: visionauto.guntur@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

క్రోసూరు: క్రోసూరు పోలీసుస్టేషన్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐ జీ మంగారావు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని క్రోసూరు, పెదకూరపాడు, బెల్లంకొండ ప్రజలు ఈ వేదిక ద్వారా తమ సమస్యలపై ఉదయం 10 గంటల నుంచి అర్జీలను అందించవచ్చని తెలిపారు. వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నేడు ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

అచ్చంపేట : స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సీఐ షేక్ కరిముల్లాషా వలి తెలిపారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. తనతోపాటు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

పద్మశాలి సంఘ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా చెన్నంశెట్టి బాజీ

పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పెదకూరపాడు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి బాజీ ఆదివారం నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కాకుమాను రమేష్, ప్రధాన కార్యదర్శి చిల్లాపల్లి సత్యంల నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. తన బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గోలి ఎలమంద, అనుముల వెంకటరావు, నక్క మల్లికార్జునరావు, బండారు వెంకటేశ్వర్లు, అనుముల సామ్రాజ్యం, కాటాబత్తిని శ్రీనివాసరావు, పనిదెరపు బ్రహ్మం, నందం సాయి, జిల్లా శ్రీనివాసరావు, నంద్యాల వేణు, చిల్లాపల్లి పానయ్య , అనుముల ప్రసాదు, సందెపు సాంబయ్య పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

రాజుపాలెం : మండలంలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 6 గంటల కల్లా ప్రారంభించాలని ఎంపీడీఓ రామకృష్ణప్రసాద్ ఆదివారం తెలిపారు. మండలంలోని 14 సచివాలయాల పరిధిలోని అన్నిగ్రామాల్లో ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సచివాలయం సిబ్బంది, స్థానికుల సహకారంతో ఒకేరోజు 95 శాతం పంపిణీ చేయాలన్నారు.

క్రోసూరు మండలంలో 8,759 మంది లబ్ధిదారులు

క్రోసూరు: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో టీకేవీ రమణ ఆదివారం తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో 8,759 మంది లబ్ధిదారులకు రూ. 5.98 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతవరం -486, అందుకూరు -687, ఆవులవారిపాలెం -600, బయ్యవరం -643, దొడ్లేరు 1-641, దొడ్లేరు 2- 689, గుడిపాడు -451, హసనాబాద్-393, క్రోసూరు 1 - 631, క్రోసూరు 2 -594, క్రోసూరు 3-319 , నాగవరం - 413, పీసపాడు -434 , త్యాళ్లూరు- 913, ఊటుకూరు-865 మంది లబ్ధిదారులు ఉన్నారు. 106 మంది పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల నుంచి 34 మందితో పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు.